

జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గం
పేదల సమస్యలను పరిష్కరిస్తూ... జనహితం కోసం అహర్నిశలు కృషి చేస్తూ...
మహోన్నతమైన వ్యక్తిత్వం... సుగుణ సంపన్నులు... ప్రజాసేవయే పరమార్థంగా.... మంచితనానికి ప్రతీక...
మానవత్వానికి పతాక... మా ఆత్మీయ నేత... జనహృదయ విజేత... మా ఆత్మ బంధువు...
మా పెద్దాయన శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని
ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని మనసారా ప్రార్థిస్తూ...
with best Compliments from
M.M.HOMES AND DEVELOPERS
Air Bypass Road, Tirupati
కె.దినేష్ రెడ్డి
కె.సందీప్ రెడ్డి

ఆలయ నిర్వహణపై గ్రామసభ

నగరి : పట్టణ పరిధిలోని ఓరుగుంటా పురం ప్రాంతంలో దేవదాయ శాఖ పరిధిలో ఉన్న గ్రామదేవత ఓరుగుంటాలమ్మ ఆలయ నిర్వహణపై వివాదాలు ఏర్పడిన నేపథ్యంలో జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏకాంబరం బుధవారం ఆలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులతో చర్చించారు. అందరి అభిప్రాయాలను సేకరించినవారు ఏకాభిప్రాయానికి రావడానికి వీలు పడకపోవడంతో మరోమారు ఈ అంశంపై సుదీర్ఘ చర్చలు జరిపి అభిప్రాయాలను వెల్లడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుమనప్రియ, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామసభలో చర్చలు జరుపుతున్న దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్

ప్రజా ఆరోగ్యానికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

తిరుపతి మంగళం : ప్రజలకు ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు వైఎస్సార్‌సీపీ మంగళం రణధీర్‌పురం పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ తెలిపారు. రణధీర్‌పురం సచివాలయం వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పలు విప్లవాత్మక చర్యలు చేపట్టారని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ఇంటి వద్దకే వైద్యులు వచ్చి వైద్యం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షులు రజాక్, వార్డు మెంబర్లు సతీష్, మురళి పాల్గొన్నారు.




వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు అందజేస్తున్న పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, మల్లెమొగ్గల ఉమాపతి, రజాక్, డాక్టర్లు


16న వైస్ ఎంపీపీ ఉప ఎన్నిక

పెనుమూరు(కార్వేటినగరం): మండల ప్రజా పరిషత్ ఉప ఎన్నిక ఈ నెల 16న నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ నీలకంఠేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనారోగ్యంతో అకాలంగా మృతి చెందిన వైస్ ఎంపీపీ దూది అరుణ స్థానాన్ని భర్తీ చేయడానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం అధ్యక్షతన ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీటీసీలు పాల్గొని వైస్ ఎంపీపీని ఎన్నుకోవాలని కోరారు.


నిబంధనలు పాటించండి

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని నీవానది సమీపంలో టపాకాయల విక్రయానికి అనుమతి ఇచ్చిన ప్రదేశాన్ని తహసీల్దార్ ఇన్బనాథన్, ఎస్ఐ రామాంజనేయులు బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల విక్రయాలకు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. టపాకాయల విక్రయ ప్రాంతంలో ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.


జన్మదిన శుభాకాంక్షలు
ఆరాధ్య నాయకులు
చంద్రగిరి నియోజకవర్గం శాసన సభ్యులు
డా॥ శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
చెందిలి వెంకట రమణ
సర్పంచ్, అవిలాల
మున్నూరు లక్ష్మీశివ
సర్పంచ్, గాంధీపురం
కె.లక్ష్మీరాజ
సర్పంచ్, ఓటేరు
ముసుకు కోటేశ్వరరావు
సర్పంచ్, లింగేశ్వర నగర్


శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గం
పేదల అభ్యున్నతే పరమావధిగా ప్రతి క్షణం పరితపించే మేలైన నాయకుడు
రాజకీయదురంధరుడు, జనహితమే అభిమతంగా అడుగులు వేసే దార్శనికుడు,
ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగే నిత్య శ్రామికుడు
డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు.
ANITH KUMAR REDDY M.D
AMIGOS Builders & Developers
AMIGOS BUILDERS & DEVELOPERS
Lepakshi Hospital Lane, Thimminaidu Palem, Mangalam Road,
TIRUPATI. Contact: 9603222822, 9603222722
website: amigosventures.com
AMIGOS
Builders & Developers
PINE TREE


ఆత్మీయ అన్నయ్యకు
జన్మదిన శుభాకాంక్షలు
K.P. REDDY, MBA
(KERVETI PRABHAKAR REDDY)
M/s First Land Projects Partner
TIRUPATI


HAPPY BIRTHDAY
OUR GREAT LEADER
HAPPY BIRTHDAY
SRI CHEVIREDDY
BHASKAR REDDY
GARU
పేదల అభ్యున్నతే పరమావధిగా
ప్రతి క్షణం పరితపించే మేలైన నాయకుడు
రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేసే
ధీటైన పాలకుడు కార్యకర్తల గుండెల్లో
కొండంత ధైర్యంగా నిలిచే మేరునగధీరుడు
ప్రతిపక్ష పార్టీల్లో ప్రకంపనలు పుట్టించే
రాజకీయదురంధరుడు, జనహితమే
అభిమతంగా అడుగులు వేసే దార్శనికుడు,
ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగే నిత్య శ్రామికుడు
డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు
ఆర్.మదన్ మోహన్
వై.యస్.ఆర్.సీ.పీ. ఐటి వింగ్
తిరుపతి జిల్లా
సి.హెచ్.మహేశ్వర్ రెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు
యర్రావారిపాళెం మండలం
కంచన లోకేష్
చిన్నగొట్టికల్లు వై.యస్.ఆర్.సీ.పీ. ఇంచార్జ్
యర్రావారిపాళెం మండలం
రెడ్డిచెర్ల నరేష్ బాబు
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు
యర్రావారిపాళెం మండలం
చింటు (దేవరకొండ)
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు
చిన్నగొట్టిగళ్ళు మండలం
బి.జనార్ధన్ రెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు
పాకాల మండలం


జన్మదిన
శుభాకాంక్షలు
"మా నియోజకవర్గంలోని
ప్రతి కుటుంబం నా కుటుంబమే..
అందరి అభివృద్ధి బాధ్యత నాదే...
ఆపదలో ఆదుకొనే బాధ్యత నాదే...
మీ అందరి ఆరోగ్యమే నా మహాభాగ్యం"
అంటూ ప్రజాసేవకోసం నిరంతరం శ్రమిస్తూ...
చిరునవ్వే అభరణంగా, శ్రమే ఆయుధంగా
అభివృద్ధే ధ్యేయంగా పరితపిస్తున్న
మా అన్న
డా॥ శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని
ఆ దేవదేవుని మనసారా కోరుకుంటూ...
ముచ్చేలి ధరణికుమార్ రెడ్డి
తిరుపతి రూరల్ మండలం
చిగురువాడ పంచాయతీ
వై.యస్.ఆర్.సీ.పీ. అధ్యక్షులు

రూ.7.75 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసి ఆదుకుంటున్నామని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం తుమ్మలగుంటలోని తమ నివాసం వద్ద బాధితులకు రూ.7.75 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులు అందజేశారు. చిన్నగొట్టిగల్లు మండలం కూలివాండ్లపల్లికి చెందిన సహదేవరెడ్డికి రూ.3 లక్షలు, పాకాల మండలం సూరినేనివారిపల్లికి చెందిన కమలయ్య అచారికి రూ.3 లక్షలు, మరో ఇద్దరికి రూ.1.75 లక్షలు మంజూరైంది. పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మోహిత్‌రెడ్డి తెలిపారు.



వధువు కుటుంబ సభ్యులకు పెళ్లి కానుక అందజేస్తున్న సర్పంచ్ భాస్కర్ రెడ్డి తదితరులు

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ

చంద్రగిరి: మండలంలోని అగరాలకు చెందిన మదన్ మోహన్ రెడ్డి, సుభాషిణికి వివాహం నిశ్చయమైంది. వారికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, బాచికం, మహార్షుపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన పెళ్లి కానుక పంపించారు. వాటిని బుధవారం సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి నాయకులతో కలిసి వధూవరులకు అందజేశారు. కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి, గోపాల్‌శెట్టి, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దరొస్వామిరెడ్డి, నాగేశ్వర రావు, రహీమ్, వెంకటముని, భారతి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు





గాయపడిన దంపతులు సుబ్రమణ్యం, మోహన

చంద్రగిరి: కల్యాణి డ్యాం సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. పీలేరుకు చెందిన సుబ్రమణ్యం, మోహన దంపతులు ద్విచక్రవాహనంలో తిరుపతికి వచ్చారు. బుధవారం సాయంత్రం తిరిగి వెళుతుండగా కల్యాణి డ్యాం సమీపంలో కోతులు అడ్డుగా రావడంతో అదుపుతప్పి కింద పడ్డారు. గాయపడిన దంపతులను 108 సిబ్బంది తిరుపతి రుయాకు తరలించారు.

కార్పొరేట్ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు



కుర్చీలపై కూర్చుని పాఠాలు వింటున్న చిన్నారులు

పెనుమూరు(కార్వేటినగరం): కార్పొరేట్ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పథకం ద్వారా అభివృద్ధి చేస్తోందని ఐసీడీఎస్ పర్యవేక్షకులు భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని అంగన్‌వాడీకేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన 220 కుర్చీలు, 55 టేబుళ్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. అదేవిధంగా జగనన్న గోరుముద్ద పథకం ద్వారా చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తోందని తెలిపారు. అలాగే గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణకు పౌష్టికాహారాన్ని ఇంటి వద్దకే అందిస్తోందని చెప్పారు.

రీసర్వేను పక్కాగా చేయండి




సమావేశంలో మాట్లాడుతున్న జయరాజ్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో భూముల రీ సర్వేను పక్కాగా చేయాలని, ఇందుకోసం భూములకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేసుకోవాలని జిల్లా సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డు ఆఫీసర్ జయరాజ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయాల సర్వేయర్లతో భూముల రీసర్వేపై సమావేశం నిర్వహించారు. డివిజనల్ సర్వేయర్ రవిశంకర్ పాల్గొన్నారు.

ప్రమాదాలు లేకుండా నిర్వహించుకోవాలి

శ్రీకాళహస్తి: ప్రమాదాలకు తావులేకుండా బాణసంచా దుకాణాలను నిర్వహించుకోవాలని ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ రమేష్ బాబు అధ్యక్షతన పురపాలకసంఘ కార్యాలయంలో బాణసంచా దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ద్వారకనాథరెడ్డి, ఏఎస్ఐ మణి, అగ్నిమాపక సిబ్బంది నగేష్‌రెడ్డి పాల్గొన్నారు.









HAPP
BIRT
జన్మదిన
శుభాకాంక్షలు
ప్రజా సేవలో అంకితమైన పేదల పెన్నిధి
ఆత్మీయతతో కూడిన పలకరింపు,
నిత్యం ప్రజలతో మమేకమై నియోజకవర్గ
అభివృద్ధికి అహర్నిశులు కృషి చేస్తున్న
చంద్రగిరి ఎమ్మెల్యే జననేత
మా ప్రియతమ నాయకులు
శ్రీ డా॥ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
వారి ఆశీస్సులతో మరెన్నో
పుట్టిరోజు వేడుకలు జరుపుకోవాలని
ఆకాంక్షిస్తూ...
పి.నారాయణరెడ్డి
మంగళం డివిజన్ వైయస్.ఆర్.సీ.పీ. అధ్యక్షులు
ఎం.పి.టి.సి., (రణధీరపురం పంచాయతీ)
న్యూ మంగళం పంచాయతీ ఇన్‌ఛార్జ్
బత్తల గోపి
వైయస్.ఆర్.సీ.పీ. నాయకులు
గుండ్రాజు శివశంకరరాజు
వైయస్.ఆర్.సీ.పీ. నాయకులు
తిరుమల నగర్ పంచాయతీ
గుండ్రాజు లక్ష్మీదేవి
APVKWDC
స్టేట్ డైరెక్టర్


HAPPY BIRTHDAY
పేదల కోసం పరితపించే ప్రజాకోటి బలమా...
ప్రగతి చరిత రాస్తూ, బడుగుల గళమై ధ్వనిస్తూ,
కదంతొక్కుతున్న స్ఫూర్తి పతాకమా
పేదల కోసం ప్రేమను పంచుతూ పండగలా
నడిచొచ్చిన మహోత్సవమా...
చెదిరిపోని చిరునగవు సొంతమైన వ్యక్తిత్వమా...
మానవత్వమే మతంగా...
సంక్షేమ వికాసాల పొద్దుపొడుపుగా...
మాటే బాటగా నడుస్తున్న నాయకుడా
మీకు మనసారా
జన్మదిన శుభాకాంక్షలు...
శ్రీ డా॥ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గం
బి.మునిరత్నం
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు,
వినాయక నగర్
వేదాంతపురం పంచాయతి, తిరుపతి రూరల్
వై.నరసింహారెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు,
వినాయక నగర్
వేదాంతపురం పంచాయతి, తిరుపతి రూరల్


జన్మదిన శుభాకాంక్షలు
మహోన్నతమైన వ్యక్తిత్వం... సుగుణ సంపన్నులు... ప్రజాసేవయే పరమార్థంగా...
మంచితనానికి ప్రతీక... మానవత్వానికి పతాక... మా ఆత్మీయ నేత...
జనహృదయ విజేత... మా శ్రేయోభిలాషి శ్రీ డా॥ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి
మా ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు. మీరు జన్మించిన
రోజే నేను జన్మించడం నా పుర్వజన్మ సుకృతంగా భావిస్తూ...
మీకు ఎల్లవేళలా శ్రీ వేంకటేశ్వరస్వామి అలిమేలి మంగమ్మ
కృపాకటాక్షాలు ఉండాలని మనసారా కోరుకుంటూ..
మిమ్మల్ని ఎప్పటికి అభిమానించే
మీ నిత్య అభిలాషి...
పాతికపాలు రఘునాధరెడ్డి
వ్యవసాయ కో ఆర్గనైజేషన్
కమిటి ఛైర్మన్, తిరుపతి జిల్లా
పిల్లిగుండ్ల రామిరెడ్డి
వ్యవసాయ కో ఆర్గనైజేషన్
కమిటి సెక్రటరీ, తిరుపతి జిల్లా
డా॥ శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు
M.A., B.L, Ph.D
రాష్ట్ర కో-ఆర్డినేటర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు,
శాసనసభ్యులు, చంద్రగిరి
పిల్లిగుండ్ల గోవర్ధన్ రెడ్డి
పిల్లిగుండ్ల వాసుదేవ రెడ్డి


జన్మదిన
శుభాకాంక్షలు
మా తరం ఏం పుణ్యం చేసుకుందో...
మీలాంటి నాయకుడ్ని చూసింది...
రేపటి తరం ఏం పుణ్యం చేసుకుందో...
మీ అభివృద్ధి ఫలాలు అందుకోబోతోంది...
తరానికి ఒక్కడు...
యుగానికి ఒకే ఒక్కడు...
ఆయన చూపు ఆపన్నులకు వెన్నెల వెలుగు...
ఆయన నవ్వు పేదవాడికి కొండంత అండ...
ఆయన మనసు అభాగ్యులకి భరోసా...
కర్తవ్య పాలకుడు, తెగువగల నాయకుడు...
జన హృదయనేత మన చెవిరెడ్డి అన్న,
అనునిత్యం చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకోసం...
నేను విన్నాను.. నేను వున్నాను అంటూ
అందరి అభిమానాన్ని చూరగొంటున్న
మా శ్రేయోభిలాషి
డా॥ శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని కోరుతూ...
HAPPY BIRTHDAY TO
OUR GREAT LEADER
BHASKAR ANNA
Sree Yaaga
Projects Pvt Ltd
DIAMOND
గుర్రంకొండ పురుషోత్తం
తిరుపతి


HAPPY BIRTHDAY
మా ఆత్మీయ అన్నయ్య
శ్రీ డా॥ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
VJ DISTILLERIES
ABIDJAN SOUTH AFRICA

సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్



కార్యక్రమానికి హాజరైన తిరుపతి డివిజన్ క్లస్టర్లు, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

- హామీలు అమలు చేయని ప్రజాద్రోహి చంద్రబాబు
- సీఎం సభల్లా సామాజిక యాత్ర సభలు
- నేటి నుంచి ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం : దేశ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరికీ సాధ్యం కానన్ని సంక్షేమ పథకాలు అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలిసి తిరుపతి నగరంలోని డీపీఆర్ కల్యాణ మండపంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమంపై క్లస్టర్ ఇన్‌చార్జులు, కార్పొరేటర్లు, జేసీఎస్ అధ్యక్షులు, కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పెత్తందారులు తప్ప సామాన్యులు, మధ్య తరగతి ప్రజలంతా తిరిగి జగనన్నే సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబులా ఎన్నికల్లో నోటికి వచ్చిన హామీలు గుప్పించి అధికారంలోకి రాగానే తుంగలో తొక్కే నాయకుడు జగన్ కాదన్నారు. ఎన్నికష్టాలైనా భరించి 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకు దక్కిందని కొనియాడారు. అందుకే రాష్ట్రంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఇందుకు రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రలే నిదర్శనమన్నారు. ఎక్కడ చూసినా ముఖ్యమంత్రి సభలకు వచ్చినట్టుగా సామాజిక సాధికార బస్సు యాత్రలకు జనం తరలివస్తున్నారన్నారు. ఎల్లో పత్రికలు, మీడియా మాత్రం సభలు అనంతరం ఖాళీ కుర్చీలను ఫొటోలు తీసుకుని బస్సు యాత్రలు తుస్సుమని పిచ్చిరాతలు రాస్తున్నట్టు విమర్శించారు. చంద్రబాబును పైకి లేపడానికి ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారమని మండిపడ్డారు. ఎల్లో మీడియా ఎన్ని విషపు రాతలు వ్రాసినా ప్రజలు సమ్మోస్థితిలో లేరన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు.

నేటి నుంచి 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే'

రాష్ట్రానికి మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని తిరుపతి నగరంలో గురువారం నుంచి నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఇటీవల నియమించిన తిరుపతి డివిజన్ క్లస్టర్ల ఇన్‌చార్జిలు ఆదం సుధాకర్‌రెడ్డి, పడమటి కుమార్, వాసుయాదవ్, సురేంద్రరెడ్డి నేతృత్వంలో కార్పొరేటర్లు, జేసీఎస్ అధ్యక్షులు, కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అన్న విషయాన్ని క్షుణ్ణంగా వివరించాలన్నారు. జగనన్న అందించిన పథకాలు, చంద్రబాబు మోసం చేసిన విషయాలని ప్రజలకు వివరించాలన్నారు. ఇప్పటికే 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంతో ప్రతి ఇంటికీ వెళ్లామని, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికీ వెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, జేసీఎస్ అధ్యక్షులు దొడ్డారెడ్డి మురళీరెడ్డి, ఉదయగిరి రమేష్, మద్దాలి శేఖర్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ సంస్థల చైర్మన్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఓటరు పెండింగ్ క్లెయిమ్స్‌ను పూర్తి చేయండి



మాట్లాడుతున్న కమిషనర్ హరిత

తిరుపతి కల్చరల్: నగరంలో ఓటరు పెండింగ్ క్లెయిమ్స్‌ను పూర్తి చేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశించారు. ఆమె బుధవారం కచ్చపి ఆడిటోరియంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్స్‌తో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈఆర్‌వో సైట్ ఫ్రీజ్ లిస్ట్ చేశారని, ఓపెన్ అయిన సైట్‌లో అన్ని అప్‌లోడ్ చేయాలన్నారు.

అభ్యంతరాలను తెలపండి

ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకుని డిసెంబర్ 9వ తేదీలోపు అభ్యంతరాలు తెలపాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత కోరారు. ఆమె బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. ఆక్షేపణలను డిసెంబర్ 9లోపు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. టీడీపీ నేత నరసింహయాదవ్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపించి సదురు గొల్లా శాంతి అనే ఓటరు పేరును జాబితాలో చేర్చినట్టు తెలిపారు. ఓటరు నమోదు అదనపు అధికారి, తిరుపతి తహసీల్దార్ వెంకటరమణ, స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, డెప్యూటీ తహసీల్దార్ జీవన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాపులర్ షూ మార్ట్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న బిల్డింగ్ యజమానులు, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: కపిలతీర్థం రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పాపులర్ షూ మార్టు షోరూంను బుధవారం ఆ బిల్డింగ్ యజమాని బుజ్జమ్మ, నర్రా దేవరాజు నాయుడు, పాపులర్ షూ మార్ట్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ అరుణ్ కుమార్, అవినాష్ ప్రారంభించారు. షోరూం అధినేతలు మాట్లాడుతూ పాపులర్ షూ మార్ట్ సంస్థను 1962లో ప్రారంభించి ఫుట్‌వేర్ వ్యాపార రంగంలో ఆదరణ పొందినట్టు తెలిపారు. ప్రస్తుతం ఇది దక్షిణ భారతదేశంలో 156వ షోరూం అని, షోరూం ప్రారంభం సందర్భంగా 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

ఏరియా ఆసుపత్రిలో ఆయుధపూజ



ఆసుపత్రిలోని వినాయకుడికి పూజలు చేస్తున్న వైద్యాధికారులు

చంద్రగిరి: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్దనున్న వినాయక స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆసుపత్రి మొదటి అంతస్తులోని ఆపరేషన్ థియేటర్ వద్ద వివిధ దేవతా మూర్తుల చిత్రపటాలను విశేషంగా అలంకరించారు. దుర్గాదేవికి వివిధ పూజలు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, కమిటీ సభ్యులు బి.అచ్యుత విజయ్ కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప, విరూపాక్షి మమత శంకర్ రెడ్డి, వైద్యులు కవిత, స్వర్ణలత, హిమబిందు, శ్రీలక్ష్మి, స్పందన, కీర్తి, రవీంద్రనాథ్ ఠాగూర్, సోమశేఖర్, చంద్రమోహన్, హేమంత్, శుష్మా రెడ్డి, సస్యశ్రీ, సుబ్బారెడ్డి, పద్మజ పాల్గొన్నారు.

68 పందుల పట్టివేత

తిరుపతి కల్చరల్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశాల మేరకు నగరంలో బుధవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వీధుల్లో తిరుగుతున్న 68 పందులను పట్టి తరలించినట్లు నగర పాలక సంస్థ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రా రెడ్డి తెలిపారు. శానిటేషన్ సిబ్బంది, తిరుపతి అర్బన్ పోలీసుల సహకారంతో ఉపాధ్యాయ నగర్, శ్రీనగర్ కాలనీ, నారాయణపురం, ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల రోడ్డు, శెట్టిపల్లి ప్రాంతాల్లో 68 పందులను పట్టుకున్నట్టు తెలిపారు. పందుల కారణంగా వర్షాకాలంలో ఎన్సెఫలైటిస్ అనే జూనోటిక్ వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తిరుపతి నగర వాసుల ఆరోగ్య దృష్ట్యా ప్రజల ఫిర్యాదు మేరకు వీధి పందులను పట్టించే స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్టు తెలిపారు.

వేగవంతంగా కమాండ్ కంట్రోల్ పనులు



మాట్లాడుతున్న నగర పాలక సంస్థ కమిషనర్ హరిత

తిరుపతి కల్చరల్: అత్యాధునిక పరిజ్ఞానంతో తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని తిరుపతి స్మార్ట్ సిటీ సీఈవో అండ్ ఎండీ, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను, కాంట్రాక్ట్ నిర్వాహకులను ఆదేశించారు. ఆమె బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై ఇంజినీరింగ్, ఏఈకామ్, కాంట్రాక్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ పనుల జాప్యంపై కాంట్రాక్ట్ నిర్వహణ సంస్థ ఎన్‌ఈసీ నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఈ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, స్మార్ట్ సిటీ ఏవో రాజశేఖర్ పాల్గొన్నారు.

క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్‌లో ఉన్నత స్థానం గర్వకారణం

తిరుపతి సిటీ : క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ – 2024 సంవత్సరంలో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ 451-500 ర్యాంక్‌ను, క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2024లో 125 ర్యాంక్, దక్షిణాసియాలో ర్యాంక్ పొందడం గర్వకారణమని ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి వెల్లడించారు. దక్షిణ ఆసియాలో విద్యా, పరిశోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో విశ్వవిద్యాలయం గత కొన్ని నెలలుగా సాధించిన అనేక విషయక విజయాల వెలుగులో ఈ ర్యాంకింగ్‌లు విజయాలన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. ఈ ఘనత సాధించిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, రీసెర్చ్ స్టూడెంట్స్, పీజీ స్టూడెంట్స్‌ను వైస్ చాన్సలర్ ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీకి గుర్తింపు తెచ్చేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ ఘనత సాధించినందుకు రిజిస్ట్రార్ హర్షం వ్యక్తం చేస్తూ అధ్యాపకులను అభినందించారు.

అయ్యప్ప స్వామి పడిపూజకు ఆహ్వానం



ఎమ్మెల్యే చెవిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గురుస్వాములు

తిరుపతి రూరల్/చంద్రగిరి: మండలంలోని ఐతేపల్లి వద్దనున్న సుందరగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో 14న నిర్వహించనున్న పడి పూజలో పాల్గొనాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గురుస్వాములు కోరారు. వారు బుధవారం తుమ్మలగుంటలోని వారి ఇంటి వద్ద ఆహ్వాన పత్రిక అందజేశారు. వైఎస్సార్ సీపీ ఐతేపల్లి డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, ఆలయ నిర్వాహకులు, గురుస్వామి చంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక ఇస్తున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్వాహకులు

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చంద్రగిరి: ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు జరుపుకోనున్న సందర్భంగా చంద్రగిరి వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వంద మంది నిరాశ్రయులకు దుప్పట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన చెవిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు నాడు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విరూపాక్షి శంకర్ రెడ్డి, విరూపాక్షి ప్రసాద్ రెడ్డి, మణికంఠ, మట్టిరెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పీస్‌రేట్ క్షురకులను పర్మినెంట్ చేయాలి

తిరుపతి కల్చరల్: శ్రీవారి కల్యాణ కట్టలో పనిచేస్తున్న పీస్ రేట్ క్షురకులను పర్మినెంట్ చేయాలని టీటీడీ కల్యాణ కట్ట మహిళా క్షురకుల ఫౌండర్ రాధాదేవి డిమాండ్ చేశారు. ఆమె బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆలయాల్లో పనిచేస్తున్న క్షురకులను పర్మినెంట్ చేస్తామని పాదయాత్రలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీని నెరవేర్చి క్షురకులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఉద్యోగులకు కల్పిస్తున్న బస్‌పాస్, లడ్డూ కార్డు, ఐడెంటిటీ కార్డు, బ్రహ్మోత్సవ బహుమానంను పీస్ రేట్ క్షురకులకు మంజూరు చేయాలని కోరారు. పీస్ రేట్ క్షురకులకు సాధారణ సెలవులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని తెలిపారు.

డివిజనల్ పీఆర్వో ఈశ్వరమ్మకు డాక్టరేట్



తిరుపతి సిటీ: తిరుపతి సమాచార శాఖ డివిజనల్ పౌర సంబంధాల అధికారిణి ఈశ్వరమ్మకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె పబ్లిక్ రిలేషన్స్ ఇన్ కార్పొరేట్ అండ్ గవర్నమెంట్ హాస్పిటల్స్–ఏ స్టడీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు చిత్తూరు జిల్లా అనే అంశంపై రీసెర్చ్ సూపర్‌వైజర్ ఎంఈ రమణమ్మ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం వెల్లడించింది.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు





రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు, పారా అట్లాంటిక్ చాంపియన్ భాగ్యశ్రీ జాదవ్

తిరుమల: తిరుమల శ్రీవారిని బుధవారం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్, పారా అట్లాంటిక్ చాంపియన్ భాగ్యశ్రీ జాదవ్ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

క్షురకులను వేధిస్తున్నారని తప్పుడు ప్రచారం దుర్మార్గం

– కల్యాణకట్ట ఉద్యోగుల నేత వంకీపురం పవన్



వంకీపురం పవన్

తిరుపతి కల్చరల్: తిరుమల కల్యాణ కట్టలో పనిచేస్తున్న ఉద్యోగులను అధికారులు వేధిస్తున్నారని తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని కల్యాణకట్ట శాశ్వత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. తాను ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మాట్లాడిన మాటలను వక్రీకరించారని పేర్కొన్నారు. కొందరు దుష్ప్రచారం చేస్తూ కల్యాణకట్టను అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తూ లబ్ధి పొందాలనుకోవడం సరికాదని తెలిపారు. క్షురకులపై అధికారులు కక్ష సాధింపు పాల్పడుతున్నారని, వసూళ్లు చేస్తున్నారని, క్షురకులను అధికారులు వేధిస్తున్నారని, భక్తులకు గుండు గీసినందుకు డబ్బు వసూలు చేస్తున్నారని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యుడు యానాదయ్య కల్యాణ కట్టను పర్యవేక్షించకుండా గాలికి వదిలేశారని దుష్ప్రచారం చేయడం శోచనీయమని పేర్కొన్నారు. తమకు రాజకీయాలు తెలియవని, రాజకీయ కోణంలో అసత్యపు ఆరోపణలు చేసి కల్యాణ కట్ట క్షురకుల మధ్య చిచ్చుపెట్టే ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు.

ప్రతి గడపలోనూ విశేష ఆదరణ



గడప గడపకు మీ హర్షిత్ కార్యక్రమంలో పాల్గొన్న హర్షిత్‌రెడ్డి, గ్రామస్తులు, మండల నాయకులు

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆయన బుధవారం సీరామాపురం పంచాయతీ కోదండరామాపురం, హరిజనవాడ, రామచంద్రాపురం, రామాపురం, గిరిజన కాలనీల్లో పర్యటించారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీర్వాదం, పార్టీ నేతల సహకారం, కార్యకర్తల అండదండలతో గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యేలను జనం వద్దకు పంపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకునేలా చేశారని తెలిపారు. అందులో భాగంగానే మండలంలోని 11 గ్రామ సచివాలయాలు, 23 గ్రామ పంచాయతీల్లోని ప్రతి పల్లెలోనూ గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమం చేపట్టామన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిందన్నారు. మీకు మంచి జరిగి ఉంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి సుబ్రమణ్యంరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి గణపతి నాయుడు, నల్లందుల సుధాకర్‌రెడ్డి, బాబుయాదవ్, ఉప సర్పంచి పుష్పకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు భానుకుమార్‌రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు వేణునాథరెడ్డి, గురుస్వామిరెడ్డి, మురళి, సుబ్రమణ్యం, వల్లీబాషా, గంగాధరం, దాము, షాజహాన్, చాంద్‌బాషా, బాబు, ముబారక్, లక్ష్మి, ఈశ్వర్ పాల్గొన్నారు.

సనాతన వైద్యంతోనే భారతీయులకు సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న డాక్టర్ మాకాల సత్యనారాయణ

తిరుపతి కల్చరల్: భారతీయుల సంపూర్ణ ఆరోగ్య రహస్యం సనాతన వైద్య విధానమేనని, ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుజరాత్ కేంద్రంగా అధ్యయనం చేసేందుకు పూనుకుందని ప్రముఖ ఆక్యుపంక్చర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ భారత్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మానవ శరీరంలో ఉత్పన్నమయ్యే అనారోగ్య సమస్యలకు ఆక్యుపంక్చర్ వైద్యంతో చెక్ పెట్టొచ్చన్నారు. మానవ శరీరంలోని కొన్ని నాడీ కేంద్రాలను కదపడం ద్వారా ఆయా రుగ్మతులు తొలుగుతాయని తెలిపారు. భారతదేశంలో వైద్య సేవలు సరిగా లేవని, కరోనా సమయంలో అధిక మరణాలు చోటు చేసుకుంటాయని అభివృద్ధి చెందిన దేశాలు ఘోషించాయన్నారు. భారతదేశంలోనే తక్కువ మరణాలు సంభవించడాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని తెలిపారు. దీనిపై పరిశోధన చేయాలని ఆ సంస్థ సంకల్పించడం మన సనాతన వైద్యం గొప్పతనమన్నారు. ఆక్యుపంక్చర్ వైద్య సేవలను పెంపొందించడానికి భారత ప్రభుత్వం కృషి చేయాలని, ఇందుకు ఇన్‌స్టిట్యూట్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పా సహాయ కార్యదర్శులు చెన్నప్పారావు, పుష్పలతరాజ్ కుమార్, ఆక్యుపంక్చర్ ఎక్స్‌పర్ట్ విజయకుమార్ పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌తో తాళపత్రాలను భావితరాలకు అందించాలి



తాళపత్ర గ్రంథాల డిజిటలైజేషన్‌పై సమీక్షిస్తున్న టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి

తిరుపతి కల్చరల్: పూర్వీకులు మనకు అందించిన విజ్ఞాన భాండాగారాలైన తాళపత్ర గ్రంథాలను డిజిటలైజేషన్ చేసి భావితరాలకు అందించాలని టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు అవసరమైన ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని అధికారులకు సూచించారు. ఆయన బుధవారం మ్యాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రగతిపై టీటీడీ పరిపాలన భవనంలో ఎస్వీయూ, ఎస్వీ వేద వర్సిటీ వీసీలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు సాహిత్య, శాస్త్ర సాంకేతికత వంటి అనేక అంశాలను తాళపత్ర గ్రంథాల్లో లిఖించారని తెలిపారు. ఎన్నో తాళపత్ర గ్రంథాలను ఎస్వీ ప్రాచ్య పరిశోధన సంస్థకు అందజేసినట్టు పేర్కొన్నారు. ఎస్వీయూ, ఎస్వీ వేద వర్సిటీ పరస్పర సహకారంతో మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టు ద్వారా తాళపత్ర గ్రంథాలను డిజిటలైజ్ చేయాలన్నారు. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని టీటీడీ పుస్తక రూపంలో ముద్రించి పాఠకులకు అందిస్తుందని తెలిపారు. ఎస్వీయూ వీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో టీటీడీ జేఈవో సదా భార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం, ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌డీహెచ్‌ఆర్ అధినేత జన్మదిన వేడుకలు

తిరుపతి సిటీ : తిరుపతి న్యూ బాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల అధినేత డీవీఎస్ చక్రవర్తి రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన పలువురు ప్రముఖులు, కళాశాలల సిబ్బంది, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రుయా ఆస్పత్రిలో రోగులకు అన్నదానం చేశారు. ప్రిన్సిపాల్ ఉష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న డీవీఎస్ చక్రవర్తిరెడ్డి

ప్రధాని మోదీకి పతనం తప్పదు



నిరసన తెలుపుతున్న సీపీఎం, సీపీఐ నేతలు, విద్యార్థి, యువజన సంఘ నేతలు

తిరుపతి కల్చరల్: ఛత్తీస్‌ఘడ్‌కు ఒక న్యాయం, ఆంధ్రకు ఒక న్యాయంగా ప్రధాని నరేంద్ర మోదీ రెండు నాలుకల ధోరణితో మాట్లాడడం తగదని, తీరు మార్చుకోకుంటే పతనం తప్పదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ.సత్యనారాయణమూర్తి హెచ్చరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలు వెయ్యి రోజులకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బంద్, సంఘీభావ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ, సీపీఎం నగర సమితుల ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాలని కోరుతూ అన్ని విద్యా సంస్థలు బంద్ పాటించడం శుభపరిణామమన్నారు. వెనుకబడిన రాయలసీమకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కాలంటే తక్షణం కడపలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలని డిమాండ్ చేశారు. లాభాలు తెచ్చి పెడుతున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ శక్తులకు అమ్మేయాలని చూడడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు రామానాయుడు విశ్వనాథ్, పెంచలయ్య, సీపీఎం నేతలు సుబ్రమణ్యం, మాధవ్, రాధమ్మ, ఏఐటీయూసీ నేతలు కేవై.రాజా, రామచంద్రయ్య, సీహెచ్ శివకుమార్, గోవిందస్వామి, విద్యార్థి సంఘ నేతలు నవీన్, వినయ్, రాజ్, బాబు, మహిళా సమాఖ్య నేతలు రత్నమ్మ, ప్రమీల, హరిత పాల్గొన్నారు.

శీతాకాలం.. హద్దులు లేని వలప విహారి ఆగమనం.. ఆ విహంగాల విన్యాసం.. కిలకిలరావం.. వెరసి నేలపట్టులో ప్రకృతి అన్ని రకాల మురిసిపోతోంది. ఆ మనోహర దృశ్యం వర్ణనాతీతం. ఆ పల్లెవాసులు ఉద్యోగాల రీత్యా వలస వెళ్లినా.. రకరకాల పక్షులు విదేశాల నుంచి ఆ పల్లెకు వచ్చేందుకు ఇష్టపడుతున్నాయి. వాటిని వీక్షించే జనంతోపాటు పర్యాటకులకు అవి ఆహ్లాదసిరిని పంచుతున్నాయి.

విదేశీ విహారి.. ఆహ్లాదసిరి!

చెరువులో చెట్లపై నత్తగుల్ల కొంగలు





- ఆసక్తిగా తిలకిస్తున్న పక్షి ప్రేమికులు
- గుడ్లు పెట్టి పొదిగిన నత్తగుల్ల కొంగలు, నీటి కాకులు

దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో ప్రకృతి అందాలైన శీతకాలపు వలస విహంగాలు సందడి చేస్తున్నా యి. వీటి తిలకించేందుకు పక్షి ప్రేమికులు, సందర్శకు లు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే పక్షుల కేంద్రంలో గూడబాతులు, నత్తగుల్ల కొంగలు, తెల్లకంకణాయిలు, నీటికాకులు, నైట్ హేరాన్స్ తదితర పక్షులు వందల సంఖ్యలో విడిది చేస్తున్నాయి. సీజన్‌కు ముందే విచ్చేసిన నత్తగుల్ల కొంగలు, నీటికాకులు మాత్రం ఇప్పటికే కేంద్రంలోని చెరువులో ఉన్న కడప చెట్లపై గుడ్లు పెట్టి, పొందిగాయి. మిగిలిన పక్షులన్నీ జత కట్టే పనిలో ఉన్నాయి. పొదిగిన పక్షి పిల్లల కేరింతలు పిల్లలను పెద్దలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మరో వైపు చెరువుల్లో గూడబాతులు ఈతాడుతూ వాటి విన్యాసాలు చూపర్లను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం కేంద్రంలో స్థానిక వన్యప్రాణి సిబ్బంది లెక్కల ప్రకారం నత్తగుల్ల కొంగలు 1,345, గూడబాతులు 380, నీటికాకులు 578, నైట్‌హేరాన్స్ 130, విజలింగ్ డక్స్ 70, వైట్ ఐబీస్ 80, నీల్‌డక్, లార్జ్‌ఈగ్రేట్, కూట్స్ తదితర పక్షులు పదుల సంఖ్యలో ఈ కేంద్రంలో విడిది చేస్తున్నాయి. వర్షాలు కురిసి కేంద్రం పరిధిలోని అత్తిగుంట, నేరేడుగుంట, మారేడుగుంట చెరువుల్లోకి సాగు నీరు పూర్తి స్థాయిలో చేరితే మరి కొన్ని పక్షులు వందల సంఖ్యలో రావాల్సి ఉందని ఫారెస్టు సిబ్బంది తెలిపారు.



చెరువులో ఈత కొడుతున్న గూడబాతులు

గుర్రపుడెక్కతో గూడ బాతులకు ఆటంకం

పక్షుల కేంద్రం పరిధిలోని చెరువుల్లో సగానికి పైగా తీగజాతికి చెందిన గుర్రపుడెక్క మొక్కలు ఏపుగా పెరిగి చెరువులు మొత్తం అల్లుకుపోవడంతో ఈతాడే గూడబాతులకు పెద్ద ఆటంకంగా మారింది. సీజన్ మొదలుకాక ముందే ఆ దిశగా స్థానిక అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో చెరువులో ఈతాడే గూడబాతులతోపాటు వివిధ పక్షులకు గుర్రపుడెక్క ఇబ్బంది మారింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో చెరువు కట్టపై, మార్గం మధ్యలో సందర్శకులకు బురద కాకుండా సంబంధిత అధికారులు రాక్‌డస్ట్ వేసి తగు చర్యలు చేపట్టారు.

సంతానాన్పోత్తి.. ఆహారం కోసం..



పక్షుల కేంద్రానికి ఏటా విదేశీ విహంగాలు వాటి సంతారాభివృద్ధి చేసుకునేందుకు క్రమం తప్పకుండా వస్తుంటాయి. అందులో గూడబాతులు, నత్తగుల్లకొంగలు, తెల్లకంకణాయిలు, నీటికాకులు, తెడ్డుముక్కు కొంగలు, బుడగ బాతులు విచ్చేసి సంతానం చేసుకుని వెళ్లిపోతాయి. అలాగే పక్షుల కేంద్రంలో ఆహారం కోసం నారాయణ పక్షుల, శబరి కొంగలు, స్వాతి కొంగలు, పెద్ద నీటి కాకులు, పసువుల కొంగలు, సూదితోక బాతులు, చుక్కకోడి, పరజ తదితర పక్షులు వస్తాయి.

రగ్బీ పోటీలకు వరదయ్యపాళెం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వరదయ్యపాళెం: జిల్లా స్థాయిలో జరిగే రగ్బీ పోటీలకు వరదయ్యపాళెం హైస్కూల్ విద్యార్థులు ఎంపికై నట్లు పాఠశాల పీడీ బందిల కుమార్ తెలిపారు. ఆ మేరకు బీఎస్‌కండ్రిగ హైస్కూల్‌లో జరిగిన ఎంపిక పోటీలలో అండర్–17 సీనియర్ బాలురు, బాలికల విభాగంలో వి.యువతేజ, ఎస్. సూర్య తేజ, డి. సుప్రిత, డి. దీపిక, ఆర్. సుమతి ఎంపిక కాగా జూనియర్ కేటగిరీలో అండర్–14 జూనియర్ బాలురు, బాలికల విభాగంలో ఓ. అభిషేక్, సి. ధనుష్వర్ధన్, ఏ. బ్లస్సీ ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం రమణయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.